వైకాపాకు మరో షాక్

విశాలాంధ్ర-జలుమూరు: వైసీపీకి గట్టిషాక్ తగిలింది. వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి జలుమూరు జడ్పీటీసీ మెండ విజయశాంతి, జడ్పీటీసీ ప్రతినిధి మెండ రాంబాబులు టీడీపీలో చేశారు. వీరిని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బగ్గు రమణమూర్తి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్నది ఎన్డీయే పార్టీ అధికారంలోకి వస్తుందని, వీటి ద్వారానే రాష్ట్ర ప్రజలకు సంక్షేమ అందుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రాతినిధి ధర్మాన తేజ్ కుమార్, టీడీపీ నాయకులు పొన్నాన సీతారామ్ నాయుడు, పొన్నాన శంకర్, తాడేల బీమారావు, దుంగ శ్రీధర్, మెండ మురళీకృష్ణ నిక్కు హరిసత్యన్నారాయణ, పొన్నాన యుగంధర్తదితరులు పాల్గొన్నారు.

ప్రచార ఖర్చులపై నిరంతర నిఘా

వ్యయ పరిశీలకులు నీనా నిగమ్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : ఐ.అర్.ఎస్ అధికారి నీనా నిగమ్ ఆయా నోడల్ ఏజెన్సీ అధికారులను ఆదేశించారు. జిల్లాలో వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల పర్యవేక్షణ, అలాగే సాధారణ ఎన్నికల సన్నద్ధత పై నోడల్ అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం జరిగిన సమీక్షా సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. జిల్లా ఎన్నికల పరిశీలకులు కోమల్ జిత్ మీనా, శరవణ కుమార్, నవీన్ కుమార్ సోనీలతో కలసి ఆమె మాట్లాడారు. ఓటర్లకు లంచం ఇచ్చే ప్రయత్నంలో నగదు, బహుమతుల పంపిణీపై సీ- విజిల్ లాంటి అప్లికేషన్ల ద్వారా ఫిర్యాదు దాఖలు చేసేలా ప్రజలను ప్రోత్సహించాలని కోరారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ తొలుత ఎన్నికల పరిశీలకునికి జిల్లాలోని వ్యయ పర్యవేక్షణ బృందాల పనితీరు గురించి వివరించారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు, జిల్లా ఎన్నికల నియంత్రణ కేంద్రం (కంట్రోల్ రూమ్), రాజకీయ ప్రచారానికి సంబంధించిన అనుమతుల వివరాలు, జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళిక కార్యకలాపాలు, ఎన్నికల సంబంధిత ఇతర అంశాలపై వివరించారు. జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక మాట్లాడుతూ ఎన్నికల కోసం చేసిన భద్రత ఏర్పాట్లను వివరించారు. ఒడిశా సరిహద్దుగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను గురించి, వాటి పనితీరు, సిబ్బంది గురించి వివరించి ఇప్పటి వరకూ సీజ్ చేసిన నగదు, మద్యం, బంగారం, గంజాయి వంటి వాటి వివరాలు, నమోదు చేసిన ఎఫ్.ఐ.ఆర్ ల గురించి తెలిపారు. పార్లమెంటు నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఖర్చుల పర్యవేక్షణ, అలాగే ఎన్నికల ప్రచారాన్ని తనిఖీ చేయడానికి ఇప్పటికే బృందాలు క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న తీరును వ్యయ పరిశీలకులు నీనా నిగమ్ అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు చేసిన ఏర్పాట్లు, సన్నద్ధత ప్రణాళిక పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. బ్యాంకుల నుంచి జరిగే అనుమానాస్పద నగదు లావాదేవీలు, ముఖ్యంగా ఐదు లక్షలకు మించిన నగదు డిపాజిట్లపై, మద్యం షాపులకు వెళ్ళే సరకు

రవాణాపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఏఎస్పీ ప్రేమ కాజల్, అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డిఆర్ఓ ఎం గణపతి రావు, జీఎస్టి అసిస్టెంట్ కమిషనర్ రాణీ మోహన్, సిపిఓ ప్రసన్న లక్ష్మి, లీడ్ బ్యాంకు మేనేజర్ సూర్య కిరణ్, జిల్లా ఆడిట్ అధికారి సుల్తానా, డిటిసి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.చెన్న కేశవరావు, డీపీవో వెంకటేశ్వర్లు, డిఆర్డిఏ పీడి కిరణ్ కుమార్, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి వాసుదేవ రావు, జిల్లా ఖజానా అధికారి మోహన రావు, ఆదాయపు పన్ను శాఖాధికారి కే.రవి శంకర్, డిసిసిబి సీఈవో వరప్రసాద్, నీటిపారుదల శాఖ ఎస్ఈ పొన్నాడ సుధాకర్ తదితర అధికారులు హాజరయ్యారు.

టీడీపీ అభ్యర్థి శిరీష గెలుపునకు కృషి చేస్తాం

కాళింగ సామాజిక వర్గ నేతలు

విశాలాంధ్ర-పలాస : పలాస నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి గౌతు శిరీష గెలుపునకు కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ కళింగ సామాజిక వర్గ నేతలు అన్నారు. శనివారం టీడీపీ కార్యాలయంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళింగ సామాజిక వర్గంలో మెజారిటీవర్గం 2019 సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ పార్టీ అభ్యర్థి డా.అప్పలరాజు గెలవడానికి కృషి చేయగా 2024 ఎన్నికలలో డా.అప్పలరాజును ఓడించడానికి రెట్టింపు కృషి చేస్తామని ఏకవాక్య తీర్మానం చేశామన్నారు. త్వరలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించి కాళింగులంతా గౌత శిరీష ను గెలిపించడానికి కంకణం కట్టుకునే విధంగా అందరిని సమాయత్తం చేసి త్వరలో నియోజకవర్గ తెలుగుదేశం కళింగలకు సమాచారం అందించాలని నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమంలో మల్లా సూర్యం, వజ్జ బాబురావు, పిరియా రమణమూర్తి, దువ్వాడ హేమ బాబుచౌదరి, కొర్ల కన్నారావు, వాయులపల్లి మాధవరావు, దువ్వాడ శ్రీకాంత్, బడ్డ నాగరాజు, దానేటి పద్మజీ, యవ్వారి మోహన్ ,పైల చక్రధర్, దువ్వాడ శ్రీహర్ష సంతోష్, బమ్మిడి కర్రయ్య, తమ్మినాన గంగారం పాల్గొన్నారు.

వైసీపీ అధికారంలోనికి వస్తేనే పథకాలు కొనసాగుతాయి

రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర-పలాస: రాష్ట్రంలో వైసీపీ మళ్లీ అధికారంలోనికి వస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, చంద్రబాబును సిఎంగా చేస్తే పేదలను మరింత పేదలుగా తయారు చేస్తారని అందుకోసం మరోమారు ఆశీర్వదించి జగన్ ను ముఖ్యమంత్రిగా, తనను పలాస ఎమ్మెల్యేగా, ఎంపిగా పేడాడ తిలక్ లను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. శనివారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి 5,6,7,8వ వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో మంత్రి డా.అప్పలరాజుకు ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతూ పూలవర్షం కురిపిస్తూ, మహిళలు హారతులు పట్టారు. ఈ సందర్భంగా ప్రచార రథం నుంచి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో చంద్రబాబు 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో ఏ ఇంటికయినా ఒక్క రూపాయి సహాయం అందిందా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వాల హయాంలో ఏ ఇంటికి జరగని మంచి జగన్ ప్రభుత్వంలో జరిగిందని అందుకోసం జగన్ ను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పుట్టిన బిడ్డ నుంచి పండుముసలి వరకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్ కు దక్కిందన్నారు. మన ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని, మున్సిపాలిటికి నేటికి ఉన్న తాగునీటి సమస్యను గత పాలకుల నిర్లక్ష్యం నేడు శాపంగా మారిందని, 700 కోట్ల శుద్ధజలాల వాటర్ ప్రాజెక్ట్ ద్వారా ప్రతీ ఇంటికి కొళాయిల ద్వారా నీరు అందించి సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు.అందుకోసం ప్రతీ ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగనన్న ప్రభుత్వానికి అధికారంలోనికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు మీసాల సురేష్ బాబు, బుజ్జి, కౌన్సిలర్లు బమ్మిడి రమణమ్మ, పిచుక విజయ్, గుజ్జు జోగారావు, బెల్లాల శ్రీను, కో ఆప్షన్ సభ్యులు రోణంకి శ్రీనివాసరావు, బమ్మిడి సంతోష్ కుమార్, హనుమంతు వెంకటరావుదొర, వైకాపా నాయకులు రోనంకి శాంతి కుమారి, వెంకటరమణ, హైమావతి, అట్టాడ ప్రసన్నకుమార్, నిరంజన్, సీతారాం, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ విజయానికి సహకరించండి : ఎమ్మెల్యే శాంతి

విశాలాంధ్ర-మెళియాపుట్టి : జరగనున్న ఎన్నికల ప్రక్రియలో మరో మారు వైసీపీ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు సహకరించి కృషి చేయాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. గురువారం మండలంలో బందపల్లి కాలనీ, జంతురు, వెంకటాపురం, బందపల్లి, కొత్తూరు తదితర గ్రామాల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా జంతురు గ్రామంలో గిరిజన సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామాల్లో పర్యటిస్తూ చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిలను గూర్చి ప్రజలకు తెలియజేసి మరో మారు వైసీపీ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఆమెతో పాటు ఆ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులున్నారు.

28న షర్మిల బహిరంగ సభ

విశాలాంధ్ర-పలాస : ఈ నెల 28వ తేదీన కాంగ్రెస్ పిసిసి రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల ఈ నెల 28న టెక్కలి, పలాసల్లో బహిరంగ సభల్లో పాల్గొనంటారని కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు శనివారం తెలిపారు. 28వ తేదీన 4 గంటలకు టెక్కలి, 7 గంటలకు పలాసలో బహిరంగ సభలుంటాయని, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

3వ రోజు నామినేషన్ నిల్

విశాలాంధ్ర-పలాస : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా 3వ రోజు శనివారం నామినేషన్లు ఒక్కటి కూడా దాఖలు రాలేదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో భరత్ నాయిక్ తెలిపారు. శనివారం ఉదయం 11 గంటల సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్లు కొనసాగింది.

ప్రమాదాలపై అప్రమతంగా ఉండాలి : ఎస్ఎఫ్‌వో అశోక్

విశాలాంధ్ర-రణస్థలం : అగ్ని ప్రమాదాలు ప్రజలు అప్రమతంగా ఉండాలని రణస్థలం ఎస్ఎఫ్‌వో పైల అశోక్ అన్నారు. శనివారం 7వ రోజుఫైర్ సర్వీసు వీక్‌లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అగ్నిమాపక డైరెక్టర్ జనరల్ పివి సునీల్‌కుమార్ ఆదేశాలు మేరకు అగ్నిమాపక వారోత్సవాలు ముగింపు కార్యక్రమం రణస్థలం అగ్నిమాపక కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంలో రణస్థలం సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెంట్ డా॥ పి లలిత,తోటి వైద్యులు, సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిమాపక సిబ్బంది త్యాగాలను, విజయాలను, ధైర్య సహసాలను గుర్తించడంతో పాటు అగ్నిమాపక శాఖ ద్వారా అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించి తద్వారా ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు వహించడంపై వారు అవగాహనకల్పించారు. అనంతరం అగ్ని ప్రమాదాలుపై మాక్ డ్రిల్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐతమ్‌లో నూతన పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-టెక్కలి: టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల బిఎస్అండ్‌హెచ్ ఫిజిక్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న సురేష్ పట్నాయిక్ పక్కి రచించిన 'అప్లైడ్ ఫిజిక్స్ బేసిక్స్' అనే నూతన పుస్తకాన్ని ఐతమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు శనివారం ఆవిష్కరించారు. ఈపుస్తకం బిటెక్ మరియు బిఎస్సీ డిగ్రీ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని డైరెక్టర్ పేర్కొన్నారు. ఈ పుస్తకావిష్కరణలో డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావుతో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, ఆరెన్డీ డీన్ డాక్టర్ డి.ఆజాద్, బిఎస్అండ్ హెచ్ఓడి డాక్టర్ ఆర్. శాంతికుమార్, అసిస్టెంట్ హెచ్ఒడి డాక్టర్ ఎం. రమణయ్య, పుస్తక రచయిత సురేష్ పట్నాయిక్ లు పాల్గొన్నారు.

'బగ్గు' నామినేషన్‌కు హాజరైన వేలాదిమంది ప్రజలు

భారీ ర్యాలీలో పాల్గొన్న టిడిపి, జనసేన, బిజేపి శ్రేణులు

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన శ్రీకాకుళం ఎంపి, రామ్మోహన్‌నాయుడు

విశాలాంధ్ర-నరసన్నపేట: పట్టణం జనసంద్రంగా మారింది. టిడిపి, జనసేన, బిజేపి పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు తమ పార్టీలకు చెందిన జెండాల రెప రెపలతో పేట రహదారులు కిక్కిరిసిపోయింది. ఉమ్మడి కూటమికి చెందిన టిడిపి అభ్యర్థి, బగ్గు రమణమూర్తి నామినేషన్ సంధర్భంగా వేద పండితులు నిర్ణయించిన ముహూర్తం ప్రకారం పోలాకి మండలం, మబగాం గ్రామంలో అయన స్వగృహంలో ఉదయం 8.06గంటలకు నామినేషన్ పత్రాలపై సంతకం చేశారు. అనంతరం గ్రామంలో తూర్పు అమ్మతల్లి, చిన్నమ్మ తల్లి అమ్మవార్లకు దర్శనం చేసుకొని, స్వగృహం నుండి ర్యాలీగా నరసన్నపేట చేరుకున్నారు. పేటలో శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేసి, భారీ ర్యాలీతో ఆర్.ఓ కార్యాలయానికి శ్రీకాకుళం ఎంపి, అభ్యర్థి, కింజరాపు రామ్మోహన్‌నాయుడుతో అత్యధిక పసుపు దండుతో బయలుదేరారు. భగ భగ మండే భానుడి ప్రతాపాన్ని లెక్క చేయకుండా ఉమ్మడి కూటమి కార్యకర్తలు, మహిళలు పండుగ వాతావరణాన్ని తలపిస్తూ ర్యాలీలో పాటలకు తగ్గట్టుగా నృత్యాలు చేస్తూ ముందుకు సాగారు. భారీ ర్యాలీలో పాల్గొన్న ఎంపి, రామ్మోహన్‌నాయుడు ప్రత్యేక ఆకర్షణతో ప్రజానీకానికి అభివాదం చేస్తూ, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. దీనికి తోడు జలుమూరు జెడ్పీటిసి, మెండ విజయశాంతి, ప్రతినిధి, మెండ రాంబాబు, డిసిసిబి మాజీ ఛైర్మన్, డోల జగన్మోహన్‌రావు టిడిపిలో బగ్గు రమణమూర్తి, కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఆధ్వర్యంలో చేరారు. దీనితో రెట్టింపు ఉత్సాహంతో ఉమ్మడి కూటమి శ్రేణులు నామినేషన్ ప్రతాలు ఆర్.వోకు అందించేందుకు ముందుకు సాగారు.

కూటమి పాలనతోనే రాష్ట్రంలో మంచి రోజులు

- రాష్ట్రాన్ని వైసిపి నాశనం చేసింది
- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ వైసీపీ ప్రభుత్వ పాలనలో నాశనం చేసిందని, ఎన్డీఏ కూటమి పాలన తోనే రాష్ట్రంలో మంచి రోజులు వస్తా యని కూటమి అభ్యర్థి ఆమదాలవలస నియోజక వర్గం టీడీపీ ఎంఎల్ఏ అభ్యర్థి కూన రవికుమార్ అన్నారు. శనివారం చీమ లవలస, కె మునగ వలస గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన వైసీపీ సాగించిందని దీంతో వ్యవ స్థలన్నీ సర్వనాశన మయ్యాయని ఆక్షేపిం చారు. ఉపాధి కూలీల కష్టాన్ని కూడా జగనార్పణం చేశారని విమర్శించారు. ఎండనక వాననక జీవనం కోసం కష్టపడుతున్న ఉపాధి కూలీల వేతనంలో కోతలు పెట్టి తాడేపల్లి ఖజానాకు తరలించడం విడ్డూరంగా ఉందన్నారు. మట్టి మైన్ శాండ్ అప్పనంగా దోచుకున్న ప్రభుత్వం విశ్వ సముద్రం పేరుతో కొత్త రౌడీలను సృష్టిం చి మరింత దోపిడీ విధానానికి శ్రీకారం చుట్టిం దని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికల్లో వైసీ పీ పాలనను మెందించాల న్నారు. బిజెపి జన సేన తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అభి వృద్ధి ప్రణాళికల రూపొందించమని అధికారం చేపట్టిన వెంటనే వాటిని అమలు చేస్తా మని హామీ ఇచ్చారు. చీమలవలసలో దూసిపేట గ్రామం ఉప సర్పంచ్ మరికొన్ని కుటుంబాలు కూటమి అభ్యర్థి రవికుమార్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. ఈ ప్రచా రంలో బిజెపి సూరపు నాయుడు, జనసేన

రామమోహన్, సర్పంచ్ నాయుడు, ఎంపి టిసి సూర్యం, పార్టీ అధ్యక్షుడు నూకరాజు, తమ్మినేని చంద్రశేఖర్, సనపల దిల్లేశ్వర రావు, నాయకులు పార్టీ ప్రతినిధులు ఇంటిం టా సూపర్ సిక్స్ పథకాలను వివరించి కరప త్రాలను అందించారు.

రెడ్డికపేటలో 'టిడిపి'లో చేరిన 65 కుటుంబాలు

విశాలాంధ్ర-నరసన్నపేట: మండలంలో గొట్టిపల్లి పంచాయితీ రెడ్డికపేట గ్రామంలో శుక్రవారం రాత్రి 65 వైసిపి మద్దతు కుటుంబాలు గ్రామానికి చెందిన పట్నాన షణ్ముఖరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సంధర్భంగా ఉమ్మడి కూటమి టిడిపి అభ్యర్థి, బగ్గు రమణమూర్తి షణ్ముఖరెడ్డికి దేశం కండువా వేసి, ఆహ్వానం పలికారు. అనంతరం 65కుటుంబాలకు చెందిన వ్యక్తులకు రమణమూర్తి టిడిపి కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా రమణమూర్తి మాట్లాడుతూ నియోజకవర్గంలో కుటుంబ పాలనను అంతం చేసి, ప్రజలకు న్యాయం చేసి, నియోజకవర్గానికి అభివృద్ధి పధంలో నడిపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కరగాం పంచాయితీ సర్పంచ్, వెలమ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ ఛైర్మన్, ప్రతినిధి, పంగ బావాజీనాయుడు, రెడ్డికపేట, కరగాం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలందాలంటే మళ్ళీ వైకాపా ప్రభుత్వం రావాలి

ఎమ్మెల్సీ నర్తు రామారావు

విశాలాంధ్ర-కవిటి: రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ వైకాపా ప్రభుత్వమే అధికారంలోకి రావాలని జగనన్నే ముఖ్యమంత్రి కావాలని అందు కోసం వైకాపా బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ, పార్లమెంట్ సభ్యునిగా పేరాడ తిలక్ లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు కోరారు. ఈ మేరకు శనివారం మండలంలోని బెజ్జిపుట్టుగ పంచాయితీలో గల పెద్ద కర్రివానిపాలెం గ్రామంలో కవిటి మండల ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామారావు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్న గడచిన ఐదేళ్లలో అర్హులైన ప్రతి ఒక్కరికి రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించారన్నారు. వాలంటీర్, సచివాలయ వ్యవస్థల ద్వారా ప్రతి పథకాన్ని లబ్ధిదారుని చెంతకు చేర్చిన ఏకైక ప్రభుత్వం వైకాపా అన్నారు.ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా పక్షపాతిగా ప్రతి ఒక్క కుటుంబానికి మేలు చేశారన్నారు. అవినీతి రహిత పాలన అందించడంతోపాటు ప్రతి లబ్ధిదారునికి వ్యక్తిగత ఖాతాలో నగదు జమ చేసిన ముఖ్యమంత్రి జగనన్న అన్నారు.అటువంటి ముఖ్యమంత్రిని మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు ఇచ్ఛాపురం శాసనసభ స్థానస్త్రతో పాటు శ్రీకాకుళం పార్లమెంట్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవలసిన అవసరం ఉందన్నారు. సంక్షేమం పొందిన ప్రతి ఒక్కరూ వైకాపా అభ్యర్థులను ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కర్రీ గోపయ్య, సర్పంచ్ ఎస్పీ నారాయణస్వామి, ఎస్పీ ప్రవీణ్, శేషయ్య, బాలయ్య, వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

శాంతమ్మ నామినేషన్‌కు తరలిరండి

జన సమీకరణలో వైసిపి నాయకులు

విశాలాంధ్ర-కొత్తూరు.. ఈనెల 22వ తేదిన వైసిపి అభ్యర్థి ఎంఎల్ఏ రెడ్డి శాంతి నామినేషన్ కార్యక్రమానికి వైసిపి శ్రేణులు పెద్ద యెత్తున పాతపట్నం తరలి రావాలని కొత్తూరు వైసిపి నాయకులు పిలుపునిచ్చారు శనివారం వైసిపి మండల కమిటీ అధ్యక్షులు సారిపిల్లి ప్రసాదరావు, కలమట రమేష్ బాబు పిఏ సిఎస్ డైరెక్టర్ గార రాజులు నాయుడు తదితరులు కౌసల్యపురం గ్రామంలో ఇంటింటా తిరిగి శాంతమ్మ నామినేషన్ కార్యక్రమానికి ఆహ్వానించారు మరో సారి రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం రావడం ఖాయేం సిఎం గా జగన్ మోహనరెడ్డి రెండోసారి ప్రమాణ స్వీకారం అంతే ఖాయం అని వైసిపి నాయకులు ప్రసాద్ ,రమేష్ బాబు అన్నారు.

మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

యూనియన్ బ్యాంక్ విశాఖపట్నం జోనల్ హెడ్ శాలిని మీనన్

విశాలాంధ్ర-ఆరసవల్లి: ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే యూనియన్ బ్యాంక్ ప్రధాన లక్ష్యం అని విశాఖపట్నం జోనల్ హెడ్ షాలిని మీనన్ అన్నారు. రామలక్ష్మణ జంక్షన్ లో ఉన్న యూనియన్ బ్యాంకు ను నగరంలోని పెదపాడు రోడ్ లో ఉన్న రామిగడ్డ సమీపంలోకి శనివారం మార్చారు. ముందుగా శాలిని మీనన్ కు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి బ్రాంచ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శాలిని మీనన్ మాట్లాడుతూ 17 సంవత్సరాలుగా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు వివరించారు. 120 కోట్ల రూపాయలతో బ్యాంకు లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీకాకుళంలో యూనియన్ బ్యాంక్ లీడ్ బ్యాంకు గా ఉంటూ 7,500 కోట్ల రూపాయల లావాదేవులు నిర్వహిస్తూ శ్రీకాకుళం జిల్లాలో 40 బ్రాంచ్ లతో కొనసాగు తుందన్నారు. గృహ, వ్యవసాయ తదితర రుణాలన్నీ అందజేయడం జరుగుతుందని చెప్పారు. దేశంలోనే యూనియన్ బ్యాంక్ ఐదో స్థానంలో ఉందని త్వరలోనే ప్రథమ స్థానం సాధించనున్నా మన్నారు. అనంతరం ఏటీఎంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం డిప్యూటీ జోనల్ హెడ్ హెంరామ్, శ్రీకాకుళం రీజనల్ హెడ్ వెంకట తిలక్, బ్రాంచ్ మేనేజర్ ఇంద్రియ ప్రియదర్శిని, ఆఫీసర్ సంఘ నాయకులు కే తేశ్వరరావు, అవార్డు ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బి శ్రీనివాసులు, బ్రాంచ్ మేనేజర్లు, ఖాతాదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబం పెళ్లికి 60 వేల రూపాయలు సహాయం

ఎంఎంసీ ఛైర్మన్ పుణ్యవతి చేతులమీదుగా అందజేత

విశాలాంధ్ర-సంతబొమ్మాళి... ఈ మండలము అకాశలఖవరం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం తుంగాన ఉషా, అబ్రహం కుమార్తె వివాహం కోసం 60 వేల రూపాయిలు ను, ఏ ఎం సి ఛైర్మన్ సుగ్గు పుణ్యవతి చేతులమీదుగా శనివారం అందజేసారు. ఈ నగదు, ఆకాశలఖవరం పంచాయతీ పరిధిలో ఉన్న ఆకాశలఖవరం, సీరపువానిపేట, సుగ్గువానిపేట, గూలవానిపేట గ్రామాలకు చెందిన 44 డ్వాక్రా సంఘాలు సభ్యులకు సంబంధించి 55000 రూపాయలు, అలాగే కోటబొమ్మళి ఏఎంసి ఛైర్మన్ ప్రతినిధి సుగ్గు రామిరెడ్డి 5000 రూపాయలు మొత్తం 60 వేల రూపాయలు జమ చేసి అందజేసినట్లు రామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘం అధ్యక్షురాలు పూతి నీలవేణి, ఉపాధ్యక్షులు పరపటి పునీత, సుగ్గు దాలమ్మ, సిఎఫ్ లోకనాథం ఈశ్వరమ్మ, డ్వాక్రా సంఘం సభ్యులు, ఎంపీటీసీ, గ్రామ సర్పంచ్, వైస్ సర్పంచ్ ,వార్డ్ మెంబర్స్ , నాలుగు గ్రామాల కుల పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ విద్యార్థి రూ. 19 లక్షల ప్యాకేజీతో ఎంపిక

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : ఆర్జీయూకేటీ శ్రీకాకుళం క్యాంపస్ విద్యార్థిని శ్వేత భాయ్ భాడవతు సినోప్సిస్ కంపెనీలో రూ.19 లక్షల వార్షిక ప్యాకేజీకి ఎంపికయ్యారు. 2018 19 బ్యాచ్ విద్యార్థిని ఈ ప్రతిష్టాత్మక కంపెనీకి ఎంపిక కావడం పట్ల ఆమెను శనివారం శ్రీకాకుళం క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కెవిజిడి బాలాజీ అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ముందుగా లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో ఏవో ముని రామకృష్ణ డీన్ కొర్ల మోహన్ కృష్ణ చౌదరి స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ గేదెల రవి ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్ అసిర్నాయుడు తదితరులు అభినందించారు

టిడిపిలోకి జోరందుకున్న వలసలు

విశాలాంధ్ర-ఆమదాలవలస : సార్వత్రిక ఎన్నికల సమర దగ్గర పడు తుండడంతో టిడిపిలోకి వలసలు జోరం దుకున్నాయి. ఇప్పటివరకు వైసీపీ పార్టీ లో ఉన్న వారంతా ఆ పార్టీ వ్యవహరిస్తు న్న విధానాలను వ్యతిరేకిస్తూ తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చు కుంటున్నారు. మాజీ ఎంపీపీ రవికుమార్ సతీమణి కూన ప్రమీల ఆధ్వర్యంలో ఐ జె నాయు డు కాలనీలో మాజీ కౌన్సిలర్ కూన చిన్న మ్మడు, నేతృత్వంలో పలు కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. చీమలవలస గ్రామంలో దూసి పంచాయ తీకి చెందిన కాంచరాన లోకేష్ ఆధ్వర్యం లో వైస్ చైర్మన్ సహా 40 కుటుంబాలు రవికుమార్ ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకున్నారు. కే మునగవలసలో బగాది రామినాయుడు 43 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. వీరికి రవికుమార్ పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అదే సమావేశంలో 36 మంది జనం సేనలో చేరారు. వీరికి పార్టీ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్రావు కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. వీరంతా ఎన్డీఏ కూటమి అభ్యర్థి విజయానికి అంకితమై పనిచేస్తామని ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ పీరు కట్ల విశ్వ ప్రసాద్ బిజెపి సూరపు నాయుడు, జనసేన రామమోహన్, సర్పంచ్ నాయుడు, ఎంపిటిసి సూర్యం, పార్టీ అధ్యక్షుడు నూకరాజు, తమ్మినేని చంద్ర శేఖర్, సనపల దిల్లేశ్వరరావు, నాయకులు పార్టీ ప్రతినిధులు ఇంటిం టా సూపర్ సిక్స్ పథకాలను వివరించి కరప త్రాలను అందించారు.

పశువుల అక్రమ రవాణాను అడ్డుకున్న పోలీసులు

విశాలాంధ్ర-జలుమూరు : మండలం చల్లవానిపేట జంక్షన్ వద్ద ఎటువంటి అనుమతి లేకుండా అక్రమంగా పశువులను తరలిస్తున్న బొలెరో వాహనాన్ని ఎస్సై మధుసూదనరావు అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం సాయంత్రం కంచిలి నుండి కోటబొమ్మాళి మండలం నారాయణ వలస సంతకు తరలిస్తుండగా అడ్డుకున్నామని తెలిపారు. 9 ఆవులు 6 దూడలు వాహనంలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. బొలెరో వాహనదారుడు చిన్నాల సంతోష్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నామన్నారు.

రామచంద్రాపురంలో పూరిల్లు దగ్ధం

విశాలాంధ్ర-జలుమూరు: మండలం వెంకటాపురం పంచాయతీ రామచంద్రాపురంలో గేదెల గౌరమ్మ కు చెందిన పూరిల్లు శుక్రవారం అగ్నికి ఆహుతైంది. ఇంట్లో నిత్యావసర సరకులతో పాటు దుస్తులు, వంట సామగ్రి సైతం దగ్ధమయ్యాయి. నష్టం విలువ అంచనా వేస్తున్నారు. విద్యుదాఘాతంతో ప్రమాదం జరిగి ఉంటుందన్నారు. ఈ విషయం తెలుసుకున్న రెవెన్యూ పరిశీలకుడు విజయబాబు, వీఆర్వో వెంకటరమణ మూర్తి ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

24న ఎమ్మెల్యే అశోక్ నామినేషన్

విశాలాంధ్ర-కవిటి: బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ తెలుగుదేశం అభ్యర్థిగా నామినేషన్ను వేయనున్నారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే అశోక్ క్యాంప్ కార్యాలయం రామయ్య పుట్టుగలో నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, మున్సిపాలిటీ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ నాలుగు మండలాలు, మున్సిపాల్టీ నుండి కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో నామినేషన్కు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో జనసేన ఇన్చార్జి దాసరి.రాజు, నాలుగు మండలాలు, మున్సిపాల్టీ నుండి కూటమి నాయకులు పాల్గొన్నారు.

మాజీ సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలను నిర్వహించిన ఎంజి ఆర్

విశాలాంధ్ర -హిరమండలం/పాతపట్నం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను శనివారం పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీపాతపట్నం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఐదు మండలాలకు చెందిన టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి మామిడి గోవిందరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా మాజీ సీఎం చంద్రబాబు చేసినటువంటి సంక్షేమ కార్యక్రమాలను, ప్రజా రంజిక పాలనను కొనియాడారు అదేవిధంగా రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో గెలుపొంది మరోసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు కాగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఐదు మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, ఎంజీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

పలాస: కాశీబుగ్గ టీడీపీ నాయకులు లొడగల కామేశ్వరరావు కార్యాలయంలో శనివారం టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ను కట్ చేసి అందరికి పంచి పెట్టారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బి.సి సెల్ కార్యదర్శి లొడగల కామేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ చంద్రశేఖర్ త్యాడి, ఎన్.శ్రీనివాస్, కొత్త సత్యంలు పాల్గొన్నారు. పలాస టీడీపీ కార్యాలయంలో చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ను కట్ చేశారు. కార్యక్రమంలో పలాస టీడీపీ సమన్వయకర్త వెంకన్న చౌదరి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, దువ్వాడ హేంబాబుచౌదరి, దువ్వాడ శ్రీకాంత్, దానేటి పద్మజీ, దువ్వాడ సంతోష్కుమార్ నాయుడు, పైల చక్రధర్లు పాల్గొన్నారు.

పెద్దబ్రాహ్మణ వీధి లో టిడిపి సూపర్ సిక్స్

విశాలాంధ్ర-టెక్కలి: టెక్కలి మేజర్ పంచాయతీ పెద్దబ్రాహ్మణ వీధి లో టిడిపి సూపర్ సిక్స్ కార్యక్రమం ఎన్డిఏ కూటమి మండల నాయకులు,కార్యకర్తలు రాష్ట్ర తెదేపా అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు టెక్కలి మండలంలో గల టెక్కలి మేజర్ పంచాయతీ పెద్ద బ్రాహ్మణ వీధిలో గల ప్రతీ కుటుంబాన్ని కలిసి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అందరూ ఆశీర్వదించాలని మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని టెక్కలి మండల నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరి రావు,హనుమంతు రామకృష్ణ, కోళ్ల లవకుమార్, మామిడి రాము, కొఠారి పండా,ప్రఫుల్ పరిడ, నర్సింగ్ ప్రధాన్, పూర్ణ చంద్రనందొ, నర్సింగ్ నాథ్ జన్నా, కురమోజు గిరి,బుడ్డ గవరయ్య, రెయ్యి ప్రీతీష్ చంద్ర, దల్లి ప్రసాద్ రెడ్డి, కోళ్ల వసంత్, కోళ్ల కామేష్, టంకాల రమణ, గురుబెల్లి బాలకృష్ణ, పేర మురళి, పేర శ్రీధర్, కూరాకుల యాదవ్, బగాది హరి, దాసరి వాసు, బెహర కాళీ, నరేంద్ర చక్రవర్తి, జన్ని పరమేష్, బుడంకాయల అభిలాష్, జీరు వెంకట రెడ్డి, మామిడి నారాయణ, లైసెట్టి దుర్గారావు, గండి చంద్ర రావు, సోడుముడి శివకిరణ్, మెట్ట అవినాష్, సలాన వినోద్ కుమార్, కర్ణిక అభిషేక్, పినిమింటి ఎర్రయ్య, మనోజ్ కుమార్ బెహర, ఊర్లపు సాయికిరణ, మనోజ్ కుమార్ పట్నాయక్, కోటయ్య, చోక్కుకుల చిన్నారావు, తమ్మినేని తిరుపతి రావు, మరియు టెక్కలి మండల తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటడిగే హక్కు అర్హత వైకాపాకు లేదు : గొండు శంకర్

విశాలాంధ్ర-అరసవల్లి: నియోజకవర్గంలో ఓటడిగే హక్కు, అర్హత వైకాపా నేతలకు లేదని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ అన్నారు. అయిదేళ్లలో కన్నెత్తి చూడని ధర్మాన ఏ మొహం పెట్టుకుని మళ్ళీ ప్రజల ముందుకు వస్తారని ప్రశ్నించారు. నగరంలోని మంగు వారి తోటలో శనివారం ఉదయం ప్రజాగళం బాబు సూపర్ సిక్స్ ప్రచార కార్యక్రమం లో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి తుపాకుల రవికుమార్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు దానం పూర్ణచంద్రరావులతో పాటు జి. లక్ష్మి, లావణ్య తదితరులు దాదాపు వంద కుటుంబాలు రోణంకి కళ్యాణ్ ఆధ్వర్యంలో గొండు శంకర్ సమక్షంలో టీడీపీలో చేరారు. శంకర్ వారికి పార్టీ కండువాలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 37,38 డివిజన్లలో రోణంకి కళ్యాణ్, ఆంధవరపు శ్రీను ఆధ్వర్యంలో మంగువారితోట, కంద్ర వీధియా. కామాక్షిమ్మ నగర్ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఎన్డియే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యేగా వార్డులో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, హామీనిచ్చారు. వైకాపా పాలనలోని అయిదేళ్ల కష్టాలు మరికొద్ది రోజుల్లో తొలగిపోనున్నాయని చెప్పారు. ఈ అయిదేళ్ళలో ప్రజలనే కాదు పార్టీ నాయకులు, కార్యకర్తలను సైతం పట్టించుకోలేదన్నారు. మోదీ సహకారంతో చంద్రబాబు నేతృత్వంలో శ్రీకాకుళం కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించి పాలకవర్గం ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు నిజముద్దీన్, జ్యోతిష్, రఫీ, సాయిలక్ష్మి, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఐటీఐలో శిక్షణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: నగరంలో గల సెయింట్ జోషప్ ఐ టి ఐ కళాశాలలో గత ముప్పై రోజులుగా బెంగుళూరు కు చెందిన ఉన్నతి ఫౌండేషన్ వారి ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న యునెక్ట్ స్పోకెన్ ఇంగ్లీష్, లైఫ్ స్కిల్స్ శిక్షణ కార్యక్రమం ముగింపు కార్యక్రమం శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ సి హెచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ శిక్షణ యొక్క మెథడాలజీ చాలా బాగుందనీ ఈరోజుల్లో అందరి విద్యార్థులకు ఇంగ్లీష్ అంటేనే భయం అనీ, కాని ఈ శిక్షణ అనంతరం విద్యార్దులలో ఆ భయం చాలా వరకు పోవడం గమనించాం అన్నారు. రమేష్ మాస్టారు మాట్లాడుతూ ఉన్నతి వారి సిలబస్ విద్యార్థుల ఉద్యోగ జీవితానికే కాకుండా వారి నిజ జీవితానికి ఉపయోగపడే విదంగా ఉందన్నారు. ఉన్నతి సంస్థ ప్రతినిధి రంజిత్ కుమార్ మాట్లాడుతూ నేషనల్ స్టాక్ ఎక్స్చేంజి లో రిజిస్టర్ అయిన మొదటి ఎన్జీఓగా ఉన్నతి రికార్డు సృష్టించిందన్నారు. కార్యక్రమంలో అచ్చుతారావు,నాగభూషణం,విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం శిక్షణ తీసుకున్న విద్యార్దులు శిక్షణ సమయం లో అనుభవాలను పంచుకున్నారు. తదుపరి విద్యార్దులు చే నిర్వహించబడిన సామస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్, భూపాల రావు, వైస్ ప్రిన్సిపల్ తులసి దాస్, దుర్గారావు, రాజేష్, ఉన్నతి ప్రతినిధి రంజిత్ కుమార్,ఆధ్యాపకులు, భాను , గోపి, సురేష్ , అరవింద, పెద్ద సంఖ్యలో విద్యార్దులు పాల్గొన్నారు.

పేదలకు మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి : పిరియా విజయ సాయిరాజ్

విశాలాంధ్ర-కవిటి: పేదల ప్రజలకు మంచిగా సేవలందిస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించడానికి ప్రజలందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ ప్రజలకు తెలియపరిచారు. ఈ మేరకు శనివారం మండలంలోని బెజ్జిపుట్టుగ పంచాయతీలో గల పెద్ద కర్రివానిపాలెం గ్రామంలో ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, వైసిపి మండల నాయకులతో కలిసి గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి విజయ మాట్లాడుతూ మంచి చేస్తున్న ప్రభు త్వాన్ని ఆశీర్వదించడానికి ఓటర్లు మా మీద చూపించే ప్రేమ, ఆత్మీయతకు నిదర్శనమని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి 99 శాతం హామీలను అమలు చేసిన జగనన్నకు 600 హామీలు ఇచ్చి మ్యానిఫెస్టో డిలీట్ చేసిన

చంద్రబాబుకు మధ్య వ్యత్యాసం తెలుసు కొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరూ బ్రహ్మరథం పడుతున్నారన్నారని అన్నారు. ఇంతటి ప్రజాదరణ కలిగిన జగనన్నను రెండవసారి ముఖ్యమంత్రి చేసుకుంటే ఇప్పుడు ఇచ్చిన దానికంటే రెండింతలు సంక్షేమాన్ని పేదలకు అందిస్తాడంటూ ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్ కు ఇచ్ఛాపురం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న విజయ కు రెండు ఓట్లు వైయస్సార్ పార్టీ ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కర్రీ గోపయ్య, బెజ్జి పుట్టుగ సర్పంచ్ ఎస్వీ నారాయణస్వామి, ఎంపీటీసీ సభ్యులు పూడి నీలాచలం, ఏఎంసి వైస్ చైర్మన్ ఎలమంచి నీలయ్య,మండల జెసిఎస్ అధ్యక్షులు జల్లు యుగంధర్,దుగాన భద్రాచలం, కాయ భీమసేన్, ఎన్ని అశోక్, ఎస్వీ ప్రవీణ్, గందుపల్లి రమేష్, కర్రీ ధనుంజయ, దూగన మోహన్ రావు, పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ధర్మానికి ఓటు వేయండి

ఎన్నికల ప్రచారంలో జూనియర్ 'ధర్మాన' సోదరులు

ప్రచారంలో పాల్గొన్న రామలింగంనాయుడు, కృష్ణచైతన్య

విశాలాంధ్ర-నరసన్నపేట: ధర్మానికి ఓటు వేస్తేనే, జగనన్న సంక్షేమ పాలన సాధ్యమవుతొందని జూనియర్ ధర్మాన సోదరులు, ధర్మాన రామలింగంనాయుడు, డా.ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. శనివారం వైసిపి ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలో యారబాడు, వి.ఎన్.పురం పంచాయితీ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి డా.కృష్ణచైతన్య మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థిగా ధర్మాన కృష్ణదాస్కు, శ్రీకాకుళం ఎంపి అభ్యర్థిగా పేరాడ తిలక్ను ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వి.ఎన్.పురం సర్పంచ్, పుట్టా ఆదిలక్ష్మి, యారబాడు సర్పంచ్, యాబాజీ రమేష్, ఎంపిటిసి, సురవరం పాపినాయుడు, ఎంపిపి, ఆరంగి మురళీధర్, పిఏసియస్ అధ్యక్షులు, పొన్నాన దాలినాయుడు, వైసిపి నాయకులు, సురంగి నర్సింగరావు, లుకలాపు రవికుమార్, బార్ల వేణుగోపాలరావు, పాగోటి గోవిందరావు, రాజాపు అప్పన్న, బగ్గు రమణయ్య పాల్గొన్నారు.

చదువు బరువుగాదు బాధ్యత : డిఈవో

విశాలాంధ్ర-రణస్థలం: చదువులు బరువుగా కాకుండా బాధ్యగా భావించాలని శ్రీకాకుళం జిల్లా విద్యాశాఖాధికారి కె వెంకటేశ్వరరావు తల్లిదండ్రులను కోరారు. శనివారం రణస్థలం మండలకేంద్రంలో ఉన్న సూర్య ప్రైవేటు స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ విఒద్యార్థులకు విలువలుతో కూడిన విధ్యను ఉపాద్యాయులు అధించాలని సూచించారు. మండల విదాశాకాధికారి ఎ త్రినాధరావు మాట్లాడుతూ విద్యార్థులకు విధ్య, క్రమశిక్షణతో పాటు క్రీడలు, సేవాకార్యక్రమాలు పై అలవర్చే విదంగా విద్యా సంస్థలు ప్రోత్సహించాలన్నారు. తొలిత సూర్య పాటశాల విధ్య ప్రణాళికలను సూర్య సూల్ చైర్మెన్ జి సత్యమణి వివరించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అతిధులను ఆ కట్టుకున్నాయి. అనంతరం వివిద పోటీలలో గెలిపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యరకమంలో సూర్య స్కూల్ యాజమాన్యం డైరెక్టర్ వెంకటరావు, ఉపాద్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సైనిక్ స్కూల్కు ఆర్కే స్కూల్ విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-కవిటి: మండలంలో గల ఆర్.బెలగాం లోని ఆర్కె స్కూల్లో చదువుతన్న జీరు.జశ్వంత్ సైనిక స్కూల్కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.గురుమూర్తి తెలిపారు. గత నెలలో జరిగిన ప్రవేశ పరీక్షలో ఆల్ ఇండియా 3759 ర్యాంకు సాధించారని వచ్చే విద్యా సంవత్సరంలో 9వ తరగతిలో చేరుతునట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.గురు మూర్తి, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థికి అభినందించారు.

అభిమానుల సందడితో బగ్గు నామినేషన్ కు పయనం

- జగన్ చేరికతో మండల టిడిపి నూతనోత్సాహం

విశాలాంధ్ర-పోలాకి: సాధారణ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుండడంతో అభిమానులు సందడిలో బగ్గు రమణమూర్తి ఉమ్మడి పార్టీ తెలుగుదేశం పార్టీ తరఫున నామినేషన్ దాఖలు చేశారు.శనివారం అభ్యర్థి స్వగ్రామం మబగాం గ్రామం నుండి అభిమానులు సందడి ర్యాలీతో కొనసాగింది. ఉదయం ఎనిమిది గంటల ఆరు నిమిషాలకు అభ్యర్థి బగ్గు రమణమూర్తి బయలుదేరడంతో ముందుగానే కార్యకర్తలు స్వగ్రామం చేరుకున్నారు. అనంతరం కొనసాగిన ర్యాలీ కార్యకర్తలలో జోష్ నింపింది. ఇప్పటికే మండలంలో పలువురు టిడిపి పార్టీలో చేరికతో మండల పార్టీ నూతనోత్సాహంతో కనిపిస్తుంది. శనివారం తాజాగా మాజీ డిసిసిబి చైర్మన్ డోల జగన్ తెలుగుదేశం పార్టీలో చేరికతో తాజా ఉత్సాహం కనిపిస్తుంది. తన తండ్రి వ్యక్తిత్వం లాంటి మనిషి బగ్గు రమణమూర్తి ని డోల జగన్ ప్రకటించడంతో మండల పార్టీలో జోష్ కనిపిస్తుంది. ఇటువంటి ఉత్సాహంతో మండలంలో భారీ మెజార్టీతో ఉమ్మడి అభ్యర్థి తెలుగుదేశం పార్టీ నాయకులు బగ్గు రవణమూర్తికి అంకితం చేస్తామని మాజీ జడ్పీటిసి సభ్యులు రోనంకి కృష్ణంనాయుడు మాజీ వ్యవసాయ శాఖ నరసన్నపేట మార్కెట్ కమిటీ అధ్యక్షులు బైరి భాస్కరరావు పార్టీ మండల అధ్యక్షులు మిరియాపల్లి వెంకట అప్పలనాయుడు అన్నారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తం

విశాలాంధ్ర-కాశీబుగ్గ: అగ్నిప్రమాదాలు జరిగే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, జరిగిన వెంటనే స్థానిక అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించాలని కాశీబుగ్గ అగ్నిమాపక కేంద్ర ఎస్.ఐ బి.సోమేశ్వరరావు తెలిపారు. శనివారం అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పాఠశాలల్లో విద్యార్థులకు అగ్నిమాపక సిబ్బంది నిర్వహించే అగ్నిప్రమాదాలపై వారు వినియోగించే పరికరాలపై మాక్ డ్రిల్ నిర్వహించి అవగాహన కలిగించారు. కార్యక్రమంలో కె.యుగంధర్, ఎం.రమేష్నాయుడు, పి.శ్రీనివాసరావు, టి.జనార్ధనరావు, పి.మన్మధరావు, కె.సంతోష్కుమార్, వి.రాము, ఎస్.చిరంజీవిలు పాల్గొన్నారు.

వైసీపీలో చేరికలు

విశాలాంధ్ర-పలాస : కాంగ్రెస్ పార్టీ కోర్ కమిటీ సభ్యులు సాసుమాన శ్యామ్, శ్యామ్తో పాటు మరో 10మంది వైసీపీ పార్టీలో శనివారం చేరారు. వీరికి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీలో చేరిన వారిలో నగిరి అప్పారావు, సుక్క కృష్ణారావు, సి. హెచ్.నారాయణ, పి.చిరంజీవులు, బొకర చిన్నారావు, శ్రీను, జి.వెంకటరావు, పి.మధు, సన్యాసి అప్పో, తెప్పల లక్ష్మణరావు, నగిరి దాసు, ఈశ్వరరావు, తెప్పల శ్యామసుందర్, ఎన్.సంజీవరావులు ఉన్నారు. కార్యక్రమంలో మందస మండల పార్టీ అధ్యక్షులు అగ్గున్న సూర్యరావు, నిరాకర్, హేమంత్, ఉమాశంకర్, సాయిరాంలు పాల్గొన్నారు.

జైభారత్ పలాస అభ్యర్థిగా అనిల్రాజు

విశాలాంధ్ర-పలాస: జై భారత్ నేషనల్ పార్టీ తరుపున పలాస నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా కాశీబుగ్గకు చెందిన ప్రముఖ న్యాయవాది జి.ఎం.ఎస్. అనిల్రాజును ఆ పార్టీ ప్రకటించింది. ఈ మేరకు పార్టీ అధ్యక్షులు వి.వి.లక్ష్మీనారాయణ తనకు బి.పారం అందజేశారని, ఈ నెల 24వ తేదీన నామినేషన్ వేయనున్నట్లు అనిల్రాజ్ తెలిపారు. ఆయనతో పాటు ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ బాలకృష్ణ పట్నాయిక్, బద్రి సీతమ్మ పాల్గొన్నారు.

నామినేషన్ వేసిన బగ్గు సుగుణమ్మ

విశాలాంధ్ర-నరసన్నపేట: టిడిపి, జనసేన, బిజేపి ఉమ్మడి కూటమి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే, అభ్యర్థి బగ్గు రమణమూర్తి సతీమణి సుగుణమ్మ శనివారం నామినేషన్ పత్రాలను ఆర్.ఓ, రామ్మోహనరావుకు సమర్పించారు. టిడిపి తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిన బగ్గు రమణమూర్తికి డమ్మీగా సుగుణమ్మ నామినేషన్ పత్రాలు ఆర్.ఓకు సమర్పించారు.

ఉమ్మడి కూటమి అభ్యర్థి బగ్గు రమణమూర్తి నామినేషన్

విశాలాంధ్ర-నరసన్నపేట : టిడిపి, జనసేన, బిజేపి ఉమ్మడి కూటమి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి శనివారం నామినేషన్ పత్రాల ను నియోజకవర్గ ఎన్నికల అధికారి, రామ్మోహన్రావుకు సమర్పించారు. వేలాది మంది దేశం, జనసేన, బిజేపి కార్యకర్తలు, నాయకులు స్థానిక కంబకాయ జంక్షన్ వరకూ వెంటరాగ, అక్కడి నుండి ఐదుగురుతో రమణమూర్తి నామినేషన్ పత్రాలు ఆర్.వోకు అందించేందుకు వెళ్ళారు. అలాగే ఆయన అస్తులకు సంబంధించిన అఫిడెవిట్ కూడా సమర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసిపికి బుద్ధి చెపుతామని, గత టిడిపి హాయంలో పేట అభిబృద్ధి మినహాయించి, వైకాపా ప్రభుత్వ హాయాంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ సమస్యలపై దృష్టి పెడతామని, ఉమ్మడి కూటమి అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారని తెలిపారు. నామినేషన్ సమర్పించిన రమణమూర్తితో మాజీ ఎఎంసి చైర్మన్, భైరి భాస్కరరావు, జల్లు చంద్రమౌళి, ధర్మాన తేజ, అడ్వకేట్స్, రోణంకి కృష్ణంనాయుడు, డి.రాజ్కుమార్ పాల్గొన్నారు.

మూడవరోజు రెండు నామినేషన్లు

విశాలాంధ్ర-ఆమదాలవలస: మూడవ రోజు కూడా పార్టీ అభ్యర్థులు ఇరువురు నామినేషన్ దాఖలు చేశారు. భారత చైతన్య యువజన పార్టీ తరపున బూర్జ మండలం తోటాడ గ్రామానికి చెంది న చెందిన సేపాన శ్రీనివాసరావు, జై భార త్ నేషనల్ పార్టీ తరపున బూర్జ మండ లం నీలం పేటకు చెందిన బురిడీ గౌరీ శంకర్ నామినేషన్ దాఖలు చేశారు. శనివారం వీరు ఇరువురు నామినేషన్ దాఖలు చేసినట్లు నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎం నవీన్ తెలిపారు. ఇప్పటి వరకు మొదటిరోజు రెండు, రెండవ రోజు ఇరువురు నాలుగు సెట్లు, మూడవ రోజు ఇరువురు మొత్తం ఆరుగురు అభ్యర్థులు 8 సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. నామినేషన్లకు మరి మూడు రోజులు గడువు ఉండడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయనున్నారు.

టీడీపీ సూపర్ సిక్స్ పథకాలతో సుస్థిర పాలన

విశాలాంధ్ర-పలాస: టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రంలో సుస్థిర పాలన సాధ్యం అవుతుందని టిడిపి రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు యాదవ్ అన్నారు.శనివారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో 13 వార్డులో టిడిపి ఇన్చార్జి కొత్త రాజేశ్వరి సత్యం ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ళ పాలనలో మున్సిపాలిటీలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, కనీస మౌలిక సదుపాయాలు లేక తాగునీరు అందక ప్రజలు అల్లాడుతురన్నారు. అన్నీ ఇచ్చాం అంటూనే అధిక ధరలతో ప్రజల సొమ్మును దోచుకుంటున్నారని దీన్ని ప్రజలు గుర్తించాలన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే రైతు బజార్ ఏర్పాటు, డిఫెన్స్ అకాడమీ, సిల్క్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో కొత్త సత్యం, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, గోల చంద్రరావు, బోస్ బాబు, అంబటి కృష్ణమూర్తి, డిల్లేశ్వరి, భీమ, రమణ, తదితరులు పాల్గొన్నారు.

వేతనదారులతో వైసీపీ అభ్యర్థి రెడ్డిశాంతి

విశాలాంధ్ర- హిర మండలం/పాతపట్నం: మండలంలోని బూరగాం మరియు కాగువాడ గ్రామల్లోని ఉపాధి హామీ క్షేత్రములు నందు పాతపట్నం శాసనసభ నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ అభ్యర్థి రెడ్డి శాంతి ఉపాధిహామీ వేతనదారులను శనివారం కలిసి, జననేత జగనన్న సువర్ణపాలనలో ప్రజలకు చేకూరిన మేలును సవివరంగా తెలుపుతూ, జగనన్న పభుత్వం లో జరిగిన అభివృద్ధిని సుదీర్ఘంగా వివరించారు. రాష్ట్రంలో జగనన్న జనరంజక సంక్షేమ పథకాలు కొనసాగాలనంటే జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు. జగనన్న ఆశీస్సులతో రెడ్డి శాంతి అను నేను రెండవసారి పాతపట్నం శాసనసభ నియోజకవర్గ వైఎస్సార్సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను, అలాగే శ్రీకాకుళం పార్లమెంటరీ వైఎస్ఆర్సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాడ. తిలక్కి మీ అందరి ఆశీస్సులు కావాలని తెలుపుతూ, మీ అమూల్యమైన ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఇరువురిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారిని కోరారు.

అంబేద్కర్కు నివాళులర్పించిన బగ్గు, కింజరాపు

విశాలాంధ్ర-నరసన్నపేట: పట్టణంలో ఉమ్మడి కూటమి నిర్వహించిన భారీ ర్యాలీలో శనివారం స్థానిక కళాశాల జంక్షన్ ఎదురుగా వున్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, బగ్గు రమణమూర్తి, ఎంపి అభ్యర్థి, కింజరాపు రామ్మోహన్ నాయుడు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ డా.అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు, డోల జగన్మోహన్రావు, బలగ ప్రవీణ్కుమార్, గొద్దు భాగ్యలక్ష్మీ, శిమ్మ చంద్రశేఖర్, గొద్దు చిట్టిబాబు, కింజరాపు రామారావు, సరిపల్లి మధు, పూతి రమణ, రామలక్ష్మీ వున్నారు.

కాకరగూడ సర్పంచ్ పెద్దింటి టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం కాకరగూడ గ్రామ సర్పంచ్ పెద్దింటి కృష్ణమూర్తి వైసిపి పార్టీ కి రాజీనామా చేసి.టీడీపీ లో చేరారు.శనివారం టీడీపీ నాయకులు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసి వర ప్రసాద్ రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో. సర్పంచ్ పెద్దేంటి టీడీపీ లో చేరారు పార్టీ కండువా కప్పి లోతూ గెడ్డ సదరంగాఆహ్వానించారు ఈ కార్యక్ర మంలో టీడీపీ నాయుకులు ఎల్.తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

సిపిఎం రాష్ట్ర నాయకులు పంచాది రోజా

విశాలాంధ్ర -మందస: ఇండియా కూటమి అభ్యర్థులను గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర నాయకులు పంచాది రోజా కోరారు. శనివారం మందసలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇండియా పోరం అభ్యర్థులను గెలపించాలని కోరుతూ సిపిఎం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మతతత్వ బిజెపితో పొత్తు పెట్టుకున్న టీడీపీ, జనసేన పార్టీలను బిజెపికి తొత్తుగా వ్యవహరిస్తున్న వైసీపీని ఓడించాలని అన్నారు. ప్రత్యేక హెూదా, విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపితో టీడీపీ, జనసేన జత కట్టడం ఎవరికి మోసం చేయడానికి అని ప్రశ్నించారు. ప్రజల డబ్బులతో నిర్మించిన ప్రభుత్వం రంగ సంస్థలను బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ధారాదత్వం చేస్తుందని విమర్శించారు. కొండలను గనులను అంబానీ, ఆదానికీ బిజెపి ధారాదత్తం చేస్తుందని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, రైల్వేజోన్, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకుండా రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపిని, దాని మిత్రపక్షాలను ఓడించాలని, ఇండియా పోరం అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. ఇండియా ఫోరం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి మజ్జి త్రినాద్బాబును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు గణపతి, ఆర్.దిలీప్కుమార్, మట్ట ధర్మారావు, కేశవరావు, కాంగ్రెస్ నాయకులు మజ్జి బాబూరావు, కొర్ల హేమారావు చౌదరి, గిరిజనులు సవర గురునాద్లు పాల్గొన్నారు.

భర్త గెలుపే ధ్యేయంగా 'కూన రవి సతీమణి' ఇంటింటా ప్రచారం

పచారం నిర్వహిస్తున్న దృశ్యం

విశాలాంధ్ర - పొందూరు: ఆమదాలవలస నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూన రవికుమార్ గెలిపే ధ్యేయంగా పొందూరు మండల మాజీ ఎంపీపీ, రవికుమార్ సతీమణి కూన ప్రమీలమ్మ మండలం బాణాం గ్రామంలో శనివారం ఇంటింటా ప్రచారాన్ని హెూరెత్తించారు. మండుటెండలు లెక్కచేయకుండా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటా ప్రచారం చేశారు.ప్రమీలమ్మకు గ్రామంలో పెద్దలు, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు.ఇంటింటా ప్రచారంలో భాగంగా తన ఇంటి ఆడపడుచు గా భావించి నుదుట విజయం తిలకం దిద్దారు. మంగళ హారతులతో గ్రామంలో ఘనంగా స్వాగతం పలికారు. అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా కోనా రవికుమార్ కు, పార్లమెంటరీ పార్టీ అభ్యర్థిగా కింజరాపు రామ్మోహన నాయుడుకు మీ పవిత్ర ఆశీస్సులు అందించి, సైకులు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు.ప్రమీలన్న ప్రచారానికిప్రజలు బ్రహ్మరథం పట్టారు.గ్రామ అభివృద్ధినిప్రోత్సాహవించి ప్రతి ఒక్కరు కూడాతెలుగుదేశం పార్టీకి బలపర్చి వీరిద్దరినీ గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిఎన్టియుసి అధ్యక్షులు గాడు నారాయణరావు, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగా శంకర భాస్కరరావు, మండల టిడిపి ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి నాయుడు, మాజీ సర్పంచ్ కింజరాపు వెంకటరమణ, మండల తెలుగుదేశం పార్టీ యువ నేతఅనకాపల్లి చిన్న,బిజెపి సీనియర్ నేతలుబలివాడ సత్యనారాయణ,పేరూరు శ్రీనివాసరావు,మండల జనసేన పార్టీ అధ్యక్షులు ఎలకల రవణ మండల సర్పంచులు ఎంపీటీసీలు మాజీ తాజా వార్డు సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

మాట్లాడుతున్న నరసింహమూర్తి

విశాలాంధ్ర-జలుమూరు: నామినేషన్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కాంగ్రెస్ అభ్యర్థి మంత్రి నరసింహ మూర్తి కోరారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనకు బీఫామ్ ఇవ్వడం జరిగిందని, ఈనెల 24వ తేదీన నామినేషన్ సమర్పించుటకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతోందని, మరి ఇండియా కూటమి సిపిఎం వామపక్షాలతో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ఆరోజు నామినేషన్ పత్రాలు దాఖలు చేయడం జరుగుతుందన్నారు. అయితే ప్రజలు గత రెండు ప్రభుత్వాలకి పూర్తిగా విసిగి వేశారి ఉన్నారని. కాబట్టి ఈసారి కాంగ్రెస్ను ఆదరించి అత్యధిక మెజారిటీతో హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తారని ప్రార్థిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో బీదవాళ్లకు సంబంధించి అనేక రకాలైనటువంటి కార్యక్రమాలు చేస్తూ మన ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం తొమ్మిది గ్యారెంటీలని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఒకటవది బేధ మహిళలకు సంవత్సరానికి లక్ష రూపాయలు వరకు ఆర్థిక సహాయం అందించబడుతుందని, అదే విధంగా రైతులే పెట్టుబడికి 50 శాతం లాభం కలిపి మద్దతు ధరను చట్టం చేసి మరి రైతులకు అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. ప్రత్యేక హెూదా 10 సంవత్సరాలు కచ్చితంగా ఇవ్వటానికే అంగీకరించడం జరిగిందని, అధికారం చేపట్టిన వెంటనే రైతు రుణమాఫీ ప్రతి రైతుకు రెండు లక్షలు రుణమాఫీ జరుగుతుందన్నారు. ఉపాధి కూలీకి మినిమం 400 రూపాయల వేతనం అందించడం జరుగుతుందన్నారు. తదితర వాటిని అందించడం జరుగుతుందన్నారు. కాబట్టే మీరంతా కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని ఎమ్మెల్యే అభ్యర్థి అభ్యర్థి మంత్రి నరసింహమూర్తి కోరారు. నామినేషన్కు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వామపక్షాల కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున హాజరై కాంగ్రెస్ పార్టీ అభిమానులు కూడా హాజరై పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.